బాధించింది అయినా సహించి మరో ప్రయత్నం చేశాను

"ఈ కెప్టన్ చేసిన ద్రోహం మా హృదయానికి ఎంత ఏ ఘంచిందో చూస్తే నాకూ కోపం వస్తూంది' అన్నాను అవిడ నావేపు తిరిగి ముఖం నాకు దగ్గరగా చేర్చి మూల్గుతూంది

'మరిక్కడ్నించి వెళ్ళిపోండి దయచేసి!'

"నేను వెంటనే అక్కడ్నుంచి వెళ్ళిపోయాను అక్కడ గ్లాసులో రెండు బాల్ట్రియన్ డ్రాప్ వుంచాను ఓ పక్కగా దాగి ఆమెను కనిపెట్టాను ముక్కు తుడుచుకుంది. దూరంగా నుంచున్న నాకు ఆమె కన్నీరు అపరిచిత చైనీయుడికి అన్యాయం చేస్తున్నాడనిపించింది ఆమె కళ్ళకు అగుబడ్డ ప్రతీమానవుడ్ని చూసి, అతడికి జరుగుతున్న మహా ద్రోహానికి ఆమె అలా దుఃఖించడం అసంభవం ఎందుకంటే సింగపూర్‌లో వందలకొద్దీ స్వదేశీయులు ఆకలితో చస్తున్నారు అయినా మా ప్రయాణికుల్లో ఒక్కడూ కంటతడిబెట్టలేదు —అయినా వాళ్ళు యూరోపియన్‌ల వంటివారు మాత్రం కాదని నమ్మకంగా చెప్పగలను యింకా అనేక సంగతులు చూశాను మన రష్యనులే నావికులు, పనివారు యింకా యితరులు నాకళ్ళముందు ముక్కముక్కలా చీల్చేయబడ్డం, నలిపేయబడడం, పాతేయబడ్డం జరిగింది యిదేమీ ప్రయాణికుల్ని కలవరపరచలేదు ఒకప్పుడు అతిగా ప్రవర్తించిన వాళ్ళని చూసయినా, అంత అకారణంగా ఏర్పడుతున్న రక్త ప్రవాహాన్ని చూచేనా ఎవరేనా కదులుతే కదలవచ్చు అంతే! ఆమె చేసిన ఆ పనినిగురించి నేను చాలా ఆలోచించాను కానీ నాకెక్కడా సమధానం దొరకలేదు" సాషాని సర్దుకున్నాడు దూరాన్న ఎదో చప్పుడు విని అకస్మాత్తుగా అన్నాడు.

'దాల్లో కొంత తెలివితక్కువతనం వుందని నాకు అనుమానం వేస్తూంది"

బాగా రాత్రయిపోయింది పలచని నీలిరంగులో ఆకసంమీద నక్షత్రాలు గుడ్డిగా వెలుగుతున్నాయి. చంద్రరేఖ ఆశ్చర్యమయిపోయింది. మాకు దగ్గరగావున్న చవుకుచెట్టు చీకట్లో కలిసిపోయి నాకంటికొక 'మాను'లా అగుబడ్తూంది

ఆరాత్రికా అడవివాళ్ళ గుడిశల్లోచేరి రాత్రి గడుపుదామని సాషా తన వుద్దేశం వెలిబుచ్చాడు యీలోగా క్వాయల్స్ కూడా తిరుగాడనారంభిస్తాయి మేము బయలుదేరేందుకు లేచాం ఆ ఎండుగడ్డిలో ఎత్తెత్తి నడుస్తూ సాషా మెల్లిగా మరొక్కమాట అన్నాడు —

"మాంసం చాలా వేడిగా వున్నప్పుడు అందులో వుప్పు చేరిందో లేదో ఎవ్వడూ చూడుడు!

---

# పాపం!

### శ్రీ వై. శ్రీరామమూర్తి

అప్పుడే కాన్వొకేషన్ అయింది నల్లని గౌన్లు నల్లని టోపిలతో బైటకు వస్తున్నారు డిగ్రీలవారు ఒక్కరొక్కరే సోల్పులుసోల్పులుగా ఈ ఆచ్ఛాదిత వ్యక్తుల్ని చూచేసరికల్లా బుట్టబొమ్మలు గంగిరెద్దులు నాభావనాలోకంలో చెలరేగాయి. రోడ్డుప్రక్కనుంచుని చూస్తూంటే వినోధంగా ఉంది నాకు

"బాఒ లో కాని దయచేయండి దిక్కులేని శం పడుంది దహన్నం చేస్తాం" అంటూ ఓ ముసలాడు చేయి చాచాడు వంగిన నడుంతో 'ఏదీ శవం' అన్నాను అనుమానంగా 'అదుగో బాబూ' అల్లంత దూరాన ఉన్న శవాన్ని చూపాడు అసహ్యమనిపించింది. 'నీకేమైనా బంధువా ' అన్నాను 'కాదు బాబూ! చుట్టం కాదు . మా గుడిసెకు దగ్గర్లో ఉండేవాడు—తన పెళ్ళాంతో. ఊహ తెలిసిన నాటినుంచి బియ్యం మిల్లులో పని చేస్తూండేవారు జబ్బులో సత్తువ బొమికల్లో బలం ఉన్నంతవరకు, రెక్క దాచుకోకండా, రక్తాన్ని ఓడ్చి పనిచేశారు ఒడుదుడుకుల్తో అలాగే సంసారం గడుపుతోండేవారు

కాలం ఒకలా గడుస్తుందా బాబయ్యా! పనిచేసే శక్తి తగ్గిపోయింది వెనక అండా లేదు సంవత్సరం క్రితం వీడిపెళ్ళాం తిండిలేక ఆవటిల్లి చచ్చిపోయింది తరువాత ఎక్కడికో పోయాడు వీడు ఇంటోనుంచి వస్తూండగా ఇక్కడ చూచాను వీడిని చచ్చిపోయి జీవం లేకండా ఈవేళ అని దీర్ఘంగా నిట్టూర్చాడు ముసలాడు

భారతదేశంలో ఎంతమంది అనాధులు ఇలా దిక్కులేక చచ్చిపోతున్నారో! రత్నగర్భ 'రాళ్ళగర్భ' అయింది కాబోలు! ఆ నల్ల దుస్తులకోసం ఐదులు, ఆరులు . ఇస్తారే కాసేపటికి పాపం! ఈ దీనుని ఓ దమ్మిడీ ఈయలేరు! దీర్ఘాలోచనలో పడ్డాను 'ఏం, బాబయ్యా' అన్నాడు పాపం! ముసలాడు 'ఏం, లేదు' పెదిమలు వణికాయి రూపాయి చేతిలో పెట్టాను

ఓ షాహుకారు కారుపోయింది ఆ త్రోవంటే దుమ్ము మామొగాన పడింది

దేశంకోసం ప్రజలకోసం జవాన్ని ధారాపోసిన జీవి ఆలా మట్టిలో పొర్లాడుతున్నాడు దోపిడీ లోకం కార్లలో షైర్లు కొట్టూన్నది 'కష్టేఫలీ'వట్టి బూటకం ఇంటికి తిరుగుముఖం పట్టాను . కాళ్ళు బరువుగా కదిలాయి.

---